# విలాస్‌రావు - విజ్ఞానం

- రుక్మిణి

విలాస్‌రావు నాకు మంచి మిత్రుడే! మంచివాడే! మనిషి ఆర్నెల్ల క్రిందట కనిపించినప్పుడు అదే అవతారం... బాగా ఎండిన వెదురు బద్దను కాస్తంత తడిపి రఘళిపిస్తే అది ఎట్లా వూగుతుందో... అబ్బా... అట్లా - దవడ ఎముకలు చొచ్చుకు రావడానికి బాగా అవకాశం ఇవ్వడం వల్ల, చర్మం లోతుకు పీక్కుపోయిన కారణంగా మొహం సాగబారి ముక్కు నిటారుగా నిక్కి చూస్తుంది. నుదుటి నిండా మడతవేనాయె! పూర్తి బట్టతల కాకున్నా సగం ఆకలేసిన ఆవు ఆదరాబాదరాగా కొరికేసిన గడ్డిలా వుంటుంది తల. కళ్ళు మాత్రం నాలుగైదు సున్నాలు కలిపేసినట్లు విశాలంగా బోరు బావి లోతులో వుండి మనల్ని లోతుగా చూస్తాయన్న మాట.

విలాస్‌రావు గొప్ప సైంటిస్టు!

అతనే మన దేశానికి గర్వకారణం అంటారు చాలామంది. నిరంతర సత్యాన్వేషి... అన్ని రకాల ఆధునిక వైజ్ఞానిక శాస్త్రాలను బాగా వడపోసి రసం పిండుతున్నాడనీ పొగడుతారు కొత్త పరికరాలనూ... సిద్ధాంతాలనూ అనేకం కనిపెట్టి. అంతపాటి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన విలాస్‌రావు నాకు స్నేహితుడైనందుకు నేను ఖచ్చితంగా గర్వపడాల్సిన విషయమే గదా!

చాలా జరూరుగా ఇవాళ తనను కలిసి తీరాలని కబురు చేశాడు. ఏదో చాలా వినూత్నమైన పరిశోధనొకటి చేసి ఫలితాలను పదిమందికీ చూపిస్తాడట! పైగా ఇంతవరకూ విజ్ఞాన శాస్త్రంలో ఎవరూ కనిపెట్టనటువంటి... శోధించనటువంటి పరిశోధనాయె!

విలాస్‌రావుకు నిర్దిష్టంగా విజ్ఞాన శాస్త్రంలో ఒక శాఖ అంటూ ఏమీ నిర్బంధం లేదు. జీవశాస్త్రం కావచ్చు. అణుశాస్త్రం... ఖగోళం... భౌతిక రసాయనికం అధిభౌతికం... అది ఏదైనా దాని అంచుల్లోకి దూసుకుపోవాలన్న తపన వల్లనే కావచ్చు - మనిషి అట్లా గిడసబారిపోయి, ఎండు గడ్డిపుల్లలా తయారయ్యాడు - అయితే ఒకటి మాత్రం నిజం! చూడ్డానికట్లా రివటలా... పీనుగ్గా కనిపించినా మనిషిలో ఒకటి రెండు చిరుత పులుల బలమూ... అయిదారు అడవినక్కల్లాంటి లౌక్యమూ ... కసీ... నరాల పట్టూ వుండడం వల్లనే అంత తేలిగ్గా నెట్టుకొచ్చేస్తున్నాడను కుంటాను!

విలాస్‌రావు ఒంటరివాడు - అట్లా అంటే తోడెవరూ లేరనుకోనక్కరలేదు. తన గిడసబారిన ఆకారమూ... నిరంతర శాస్త్ర పరిశోధనా... ఏదో ఒకటి కనిపెట్టి ఈ లోకం మీదికి వదిలేయాలన్న బలమైన భావన అతని జీవితానికి అంటిపెట్టుకున్న బలమైన బంధుత్వం... అయితే పెండ్లి పెళ్ళాము... సంసార జీవితం... సమస్యలూ వీటిని మాత్రం ఆరు మైళ్ళ దూరంలో పెట్టేశాడు... తన లోకం తనదే! ఎంతైనా చిన్న నాటి మిత్రుడు. ఈనాడు ఈ ప్రపంచానికి ఏదో అద్భుతాన్ని సృష్టించి తరింప జేయబోతున్నాడు కాబట్టి నేను తప్పనిసరిగా విలాస్‌రావు 'విజ్ఞాన పరిశోధనాలయానికి' చేరుకోక తప్పలేదు.

అప్పటికే అక్కడికి చాలామంది వచ్చి వున్నారు. ఒకరిద్దరు మంత్రులూ... ఏదో ఒక పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు... కొంతమంది యువశాస్త్రవేత్తలు. నలుగురైదుగురు బలిసిన కార్పొరేట్ మనుషులు కూడా కనిపించారు - వీడియా - మీడియా సరే సరి! వాళ్ళ గుంపూ సరంజామాతో సిద్ధంగానే వుంది. అయితే అందరూ చాలా నిశ్శబ్దంగా బాంబు ప్రేలబోయే క్షణాలను లెక్కిస్తున్న వారిలా చాలా గుంభనంగా మాట్లాడకుండా వున్నారు. ఆ పెద్ద హాలు చల్లగా హాయిగా వుంది. అందర్నీ అజమాయిషీ చేస్తున్నది మా విలాస్‌రావే!

" ఒరే... ఒరే... వచ్చేశావా... వెరీగుడ్... కమాన్ ... యూ ఆర్ జస్ట్ ఫైవ్ మినిట్స్ లేట్!

సర్సరె... మన కార్యక్రమం ప్రారంభిద్దామా....

నా భుజం మీద కొండ చిలువ లాంటి బరువైన చేయి పడడంతో నాకు వూపిరాడనంత పనయ్యింది - తేరిపార చూస్తే విలాస్‌రావే! నా బాల్య మిత్రుడే గానీ... మనిషి అంతలా ఆర్నెల్లలో శారీరకంగా మారిపోతాడని నేనే మాత్రం ఊహించలేక పోయాను.

మనిషి గిడసరైనా బాగా ఒళ్ళు చేసి పిటపిటలాడిపోతున్నాడు - మొహం బాగా వుబ్బరించి దవడ కింది కండరాలు బాగా విశాలంగా పెరిగి పెద్దపులి మెడనూ దర్పాన్నీ గుర్తు చేస్తుంటే... అరె... అదేంటి... ఈకలు పీకి నవిలేసిన తాటి పండులాంటి వాడి బుర్రకాయ మీది పీచుకాస్తా భుజాల మీదకు నిగనిగ మెరుస్తూ పరుచుకుని సింహం జూలులా సుతారంగా వుంది - వాడి నవ్వు కూడా సన్నపాటి తోడేలు గాండ్రింపులా... ఆకలిగొన్న అడవి జంతువులా మొరటుగా వుంది. రంగు నిగారించి మనిషి ఆపిలు పండులా ధగధగా మెరిసిపోతున్నాడు - వాడ్నిగానీ గట్టిగా గిల్లితే కుళాయి తిప్పినట్లు రక్తం ధారలా చిమ్మడం ఖాయం!

నా మనసంతా ఒకరకమైన ఆందోళనతో నిండిపోయింది. వీడు వీడేనా? వాడేనా వీడు? ఆర్నెల్లలో ఇంత మార్పు జరగడం ప్రకృతి శాస్త్ర ధర్మమా? విరుద్ధమా? వాడు హుందాగా అడుగులేస్తుంటే చాలీచాలని పంట్లాం తగిలించిన గున్న ఏనుగులా కనిపిస్తున్నాడు. అడుగు పడుతుంటే హాలు కంపిస్తుంది మరి! బిత్తరపోవడం నా వంతు కాగా విలాస్‌రావు నా వంక ప్రశ్నార్థకంగా చూసి తన్ను తానే ఓ మారు పైనుండి క్రిందివరకు పరీక్షించుకుని అతి భీకరంగా హాలూ... దాన్లోని వాళ్ళూ దద్దరిల్లేలా పెనునవ్వోటి నవ్వాడు.


"అదేరా... అదే... 'దాని' గురించే గదా.. నాకర్థమైంది.. మరి 'మన' పరిశోధన అదేనాయె! సరికొత్త టెక్నాలజీ... ఒహో... ఇది సర్వప్రపంచ మానవాళికి వర్తించే అమోఘమైన అద్భుత పరిశోధన... చూద్దువుగాని... ఏనుగు తొండం లాంటి తన బలమైన చేత్తో నా వీపున రెండు చరుపులు చరిచాడు. పళ్ళ బిగువున భరించాను.

ఆ హాలు పూర్తిగా ఎయిర్‌కండిషను గదా... క్రింద పాలరాయి నిగనిగా మెరుస్తున్నది. పైన చల్లటి ఫ్లోర్‌సెంటు దీపాలు... అయితే హాలుకు బాగా ఒక మూలన మాత్రం ఒక చిన్న గదిలాంటి... గాజు పలకలతో... తలుపులతో నిర్మించిన పార్టిషన్... దాన్లో మాత్రం అంతా లేలిక నీలి రంగే వెలుగుతుంది. కాస్తంత దగ్గరగా పోయి కళ్ళు చికిలించి చూశాను. లోపల చక్రవర్తి గారి లాంటి సింహాసనాన్ని పోలిన ఒక అత్యంత ఆధునికమైన సోఫా పెద్దది వుంది. అది చాలా సదుపాయంగా వుంది. మెత్తగా వుంది - దాన్లో కావాలంటే కాళ్ళు ఆరజాపుకుని కూడా వెల్లకిలా విశ్రాంతి తీసుకునే సౌకర్యం కూడా వుంది. దానికి ముందు కాస్తంత ఎత్తులో పైనుండి తీగతో వేలాడుతున్న మైక్రోఫోను ఒకటి మాత్రమే వుంది. అంతా ఖాళీ. నాకేం అంతుబట్టలేదు. మెదడంతా మొద్దుబారిపోయినట్లయింది. విలాస్‌ను అడుగుదామంటే భీకరమైన వాడినవ్వూ... వీపు మీద వీశెల బరువు పిడిదెబ్బా గుర్తుకు వచ్చి వూరుకుండిపోయాను.

ఆ పార్టిషన్ గదికి ఏడడుగుల దూరంలో వినీలమైన టేబులు... గాజుది దాని మీద చాలా సరంజామా వుంది. దాని పక్కనే ఒక పెద్ద జంబో ఫ్రిజ్... దానికెదురుగా వాటమైన సుతిమెత్తని రివాల్వింగ్ చైరు వుంది. విలాస్ గభాల్న ఆ కుర్చీలోకి నిండుగా కుదిమట్టంగా ఇమిడిపోయి పళ్ళికిలించాడు. హాల్లో చుట్టూ గుమిగూడిన మా అందరి గుండెలూ ఉద్వేగంతో బితుకు బితుకుమంటున్నాయి. అందరిలోనూ ఆత్రుత. వీడియా - మీడియా వాళ్ళు వాళ్ళ పని వాళ్ళు చేసుకుపోతూనే వున్నారు.

"ఇంతవరకు ఈ చరాచర ప్రపంచంలోని ప్రతీ జీవి తన మనుగడ కోసం తన పనులు తానే చేసుకుంటుంది - అట్లా చేసుకోవడానికి వాటికి వివిధ రకాల అవకాశాలను ఈ ప్రకృతిమాతే కల్పించిందని మీ అందరికీ తెలుసు. ఏమంటారు?"

"అంతే... అంతే మరి! దటీజ్ నేచర్స్ పాలసీ...



"అంతే గదా... మరి మనిషన్నవాడు ప్రకృతిలోని అన్ని జంతువుల్లోకీ అత్యంత అభివృద్ధి చెందినవాడూ... తెలివైనవాడూ... అయితే అక్కడే వుంది అసలు కిటుకు. ఆ అతిరహస్యం ఏంటో చెప్పగలరా?"

అందరం అతి మూర్ఖుల్లా తలలు అడ్డంగా ఆడించాం... ఎందుకంటే ఆ బోడి రహస్యం ఏదో వాడు ఎట్లాగూ చెప్తాడు గదా... అందుకు!

"కాలం చాలా విలువైంది. అందులోనూ ఇది హైటెక్ యుగం... ప్రతి సెకనూ మనకు చాలా విలువైందే... అమూల్యమైందే...

ఇది అతిరహస్యమా? దీన్ని మేమంతా వెర్రివెధవల్లా వినాలా....నాకేమో ఒళ్ళు మండిపోతోంది.

.... అందుకే నేను ఆటో టెక్నో బయోథియరీ కాంప్లెక్సు'ను ఎస్టాబ్లిష్ చేశాను. అంటే ఏంటీ? సర్సరే... మీకు ముందు సులభమైన రీతిలో వివరించి ఆనక ప్రాక్టికల్‌గా చూపిస్తాను.

నాకేమో బుర్ర తిరగడం మొదలయింది. కానీ కాసేపు బుర్రకాయ నాది కాదనుకుంటే పోలా! ఈ సైంటిస్టులంతా ఇంతే! అయితే నా బుర్రలో తెలుకొండిలా ఒకే ప్రశ్న మాటి మాటికీ కెలుకుతున్నది. ఆర్నెల్ల క్రితం వీడు గట్టిగా గదమాయిస్తే నేల కరిచేటట్టు వుండేవాడు గదా... అహ... ఊదితే గాలికి ఎగిరిపోయేలా వుండేవాడు గదా... మరిపుడిట్లా నీటి ఏనుగులా పిక్కలు తీసిపోయాడు గదా... అదెట్లా సాధ్యమయింది? కొంప తీసి వీడింతకు ముందు చెపుతానన్న 'అద్భుత రత్నగిరి రహస్యం' అదే కాదుగదా!?

"ఫ్రెండ్స్... మీరు చాలా బిజీగా, క్షణం తీరిక లేకుండా కంప్యూటర్లతో కుస్తీ పడుతున్నారు. కాంటెస్సా కార్లో నిముషం కూడా మీకు తీరిక లేదు. అప్పుడేమో మీకు బాగా ఆకలేయవచ్చు. నాలిక పిడచకట్టే దాహం వేయవచ్చు. కాఫీ తాగాలనిపించవచ్చు... ఇంకా నిద్ర... ఏదైనా... అలసట వచ్చే అవసరం జరూరుగా రావచ్చు గదా.

అందరూ గుడ్లప్పగించి నోర్లు తెరిచి వింటున్నారు.

"మీ ప్రియురాలి కళ్ళలోకి తదేకంగా చూస్తున్నారు. పోనీ ఏకాగ్రతగా ఓ విరహగీతం రాని పడేస్తుంటే - సిగరెట్ వెలిగించాలనిపించవచ్చు... అబ్బో... ఎన్ని అవసరాలు... అనుభూతులు... ఇవి తీరడం ఎట్లా...?

"ఎట్లా"? ముక్త కంఠంతో అందరూ అడిగారు.

"ఆటో-టెక్నో బయోథియరీ" కాంప్లెక్సు - బాగా చూడండి - ఆ గాజు అపార్టుమెంటు సోఫాలో కూర్చున్నది మన హమాలీ రంగయ్య. ఇప్పటికి ఆర్నెల్ల నుండి నాకు ఈ ప్రయోగంలో సహకరించి మహత్తరమైన తోడ్పాటు నిస్తున్నాడు. ఈనాడు ఈ ప్రయోగం ఈమేరకు విజయవంతం కావడంలో అతనిదే ప్రధాన బాధ్యత...

తర్వాత విలాస్‌రావు గబగబ చెవులకు ఓ హెడ్‌ఫోన్ తగిలించుకుని ఒక చిన్న మైక్రోఫోనులో 'హలో... హలో... రంగన్నా... హలో... ఏంటీ (విరామం) దాహం వేస్తుందా... మంచిది... ఒక నిమిషం' అని గబగబ ఫ్రిజ్ తెరిచి ఒక నీళ్ళ బాటిలందుకుని గటగట మొత్తం నీళ్ళు తాగి త్రేన్చాడు. తర్వాత "హలో... దాహం... దప్పిక తీరిందా... సర్సరె... అదా... మంచిది... అట్లాగే హాయిగా కూర్చో!"

తర్వాత విలాస్ అర్థవంతంగా నాకేసి చూశాడు.

"ఇదీ సంగతి... అక్కడి మనిషికి ఆకలేస్తే ఇక్కడ నేను గబగబ తింటాను. వాడి ఆకలి తీరిపోతుంది. కాంప్లెక్సు... భావన... అనుభూతి... ఘనీభవించి భౌతిక రూపానికి పరివర్తన చెందే చివరి అంచు ఈ క్రిటికల్ బయో కాంప్లెక్స్... దాహం వేస్తే నేను మంచినీళ్ళు తాగుతాను. వాడి దాహం తీరుతుంది. కాఫీ, టీ... డ్రింకు... ఏదైనా సరే. అతనికి అవసరం పడిన వాటిని అతనికి బదులుగా నేను సేవిస్తానన్న మాట... అంతే! అతనికి వాటిని తానే తీసుకున్నానన్న 'ఫలితం' మదిలో కలుగుతుంది. పాపం హమాలీ రంగన్నకు ఆకలెక్కువ. వాడి 'తిండియావే' నన్నీ స్థితికి తెచ్చింది. ఒకటే తిండీ.. ఒకటే డ్రింకులు... అబ్బబ్బ... నా బరువందుకే ఇట్లా పెరిగింది... నా ఈ భారీ శరీరానికి వాడి తిండి యావే కారణం!"

నేను నిశ్చేష్టుణ్ణయ్యాను. మంత్రులూ... కార్పోరేట్‌లూ... ఎమ్మెల్యేలూ చప్పట్లు చరిచారు.

"మరి విసర్జనం... అబ్బో... అదెట్లా..."?

"కరక్టు... అది కూడా అంతే! రంగన్నకు ఎలాంటి 'శ్రమా' అవసరం లేకుండా చేయడమే ఈ అతి గొప్ప రహస్య విజయం! అందుకే ఇది ఈ శతాబ్దపు అత్యద్భుతమైన ఆవిష్కరణలో ప్రథమ సోపానం మాత్రమే అని నేను మీకు విన్నవించుకునేదీ...

ఇంకా సోపానాలూ... మెట్లు... నేను నిరుత్తరుడ్నయ్యాను.

విలాస్ నవ్వి "ఆడ సుఖం కూడా వాడి కట్లాగే అందుతుంది. అసలు రహస్యం నేను తయారుచేసిన చిప్పు... కంప్యూటర్ల కలయికా..." అంటూ టేబులు మీది గ్లాసు తొలగించి దాని నిండా అల్లిబిల్లిగా అల్లుకున్న... అమర్చిన మీటల్నీ... సన్నతీగల్నీ చూపించాడు. సైన్సు...

టెక్నాలజీ మరి? మేం అందరం ఆ కొత్త రకం పరికరాల్ని చూసిన తర్వాత విలాన్ ప్రతిభను పొగడక మరి చేయగలిగిందేముంది?

"కానీ ఫ్రెండ్స్... ఈ పరిశోధన పూర్తికాలేదు - ప్రారంభ దశ... అది ఎలాగంటే డిస్టెన్స్ ప్రాబ్లం... యానకం... టెలిఫోనుంది. దానికి తీగలు కేబుల్స్ అవసరం! వాహకం! తర్వాత వైర్‌లెస్... శాటిలైట్ ఛానల్స్. రిమోట్ - ఇవి ప్రాధమిక స్థాయి. దీన్ని అధిగమిస్తే వందల వేల మైళ్ళ దూరం నుండయినా ఇట్లా యిక మనిషి అవసరాలను మరొకరు తీర్చే 'భావనా' - ఘనీభవన అవకాశం ఏర్పడుతుందన్న మాట!"

వాడు ఓసారి కొండచిలవలా ఊపిరి పీల్చి వదిలాడు.


" ఈ ప్రయోగం... దాని ప్రయోజనం ఎప్పటివరకు పూర్తిస్థాయిలో లభ్యమవుతుంది?" ఓ విలేకరి అడిగాడు.

"ఫ్రెండ్స్? ఈ బృహత్తర ప్రయోగంలో ఇది ప్రాధమిక దశ 'అడ్వర్స్ థియరీ' - "భిన్న ధృవత్వ వ్యతిరేక ప్రభావ ఫలితం' మీద రీసెర్చి సాగుతుంది. అంటే ఇది విస్తృత రూపం దాల్చినప్పుడు మన పెద్ద పెద్ద కంపెనీల కార్పొరేట్ యజమానులు దీన్ని ' ఎస్టాబ్లిష్' చేస్తే గాని సమాజంలో అతికొద్ది మందికి దీని ప్రయోజన ఫలితాలు అందుతాయి!"

"అంటే?"

# కవిత రాయాలనే కోరిక

ఆకాశంలో
హిరోషిమా నాగసాకీ
అర్థం కాలేదా హహహ
అదే కవిత్వం అంటే
పాకిస్తాన్‌లో టెర్రరిస్ట్ కేంపులు
భారతదేశంలో కు.ని. శిబిరాలు
అర్థమయిందా
అదే జీవితం అంటే
జీవితంలో కవిత్వం
కూసింతైనా ఉండాలి
కవిత్వంలో జీవితం
కాస్తంతైనా పలకాలి
తెలుసుకున్న సత్యాన్ని
వినయంగా చెప్పాలి
తెలియని సత్యాన్ని
వివేచనతో వినాలి
జీవితానికి
కవిత్వం అందం
కవిత్వానికి
జీవితం ప్రాణం కావాలి
(ఈ విషయం అర్థం కావాలంటే శ్రీశ్రీని తప్పక చదవాలి)
మిత్రమా
కవిత్వం రక్తమై సాగాలి



చదివే వారి నాడుల్లో అది
సముద్రమై పొంగాలి
కవిత చదవగానే
చెయ్యి
కత్తి పిడి మీదకు పోవాలి
కవిత చదవగానే
కలం పట్టి
పర్వీజ్ ముషరాఫ్ భారతానికి
ప్రేమలేఖ వ్రాయాలి
కాశ్మీరానికి విడాకులిచ్చెయ్యాలి
భావం తెలియకపోయినా
శబ్దం అర్థమై
సాహిత్యం తెలియకపోయినా
సంగీతం అర్థమై
చిన్న పాప మొహంలో
పెద్ద నవ్వు మెరవాలి

* * *

తన నుండి తన స్వేచ్ఛ
కోసం
కవి సాగించే పోరాటమే
కవిత
ప్రతీ మనిషి ఎవడికి వాడు బానిస
అందుకే ప్రతీ ఒక్కరికీ కవిత పాడాలనే కోరిక

*- ఎస్.ఎస్.వి. రమణరావు*

"ప్రతికూల ప్రయోగం - వాడి కోరికల్నీ - అవసరాల్నీ నేనిక్కడ కూర్చుని తీరుస్తున్నాను గదా! సింపుల్! అలాంటి అలగాజనాన్ని నియమించుకుని - మన కోరికల్ని వాళ్ళే తీరుస్తారు - అయితే 'రివర్స్ థియరీ' అట్లా వాళ్ళు తీర్చడం వరకే - ఆ 'ఫలితం' మనకే - స్వంతంగానే దక్కే విధానం అన్న మాట - దే ఆర్ అవర్ రొబోట్ సర్వెంట్స్ - చిప్స్ మీట నొక్కి మనం తీరిక వేళలో కొన్ని ప్రత్యేకమైన - మన ఇష్టమైన సుఖాలను స్వయంగా మనవే కోరికల్ని తీర్చుకోవచ్చు. వాడికేం సంబంధం వుండదు అప్పుడు! అయిదారు బహుళజాతి సంస్థలు దీన్ని సులభంగా నియంత్రించగలవు. త్వరలో మీ అందరి ఆశీర్వాదంతో దాన్ని కూడా పూర్తి చేసి దానికో రూపం కల్పించగలను.

విలాస్‌రావు వివరాలు నా చెవికెక్కడం లేదు. నా కడుపులో అంతా దేవినట్లయింది. నోరంతా వికారంగా చేదుగా మారిపోయింది. ఒకసారి గాజు గదిలోని హమాలీ రంగన్నను చూడాలనిపించింది.

"తప్పకుండా..." విలాస్‌రావు ఫోనందుకుని పిలిచాడు. రెండు పిలుపుల తర్వాత భారీ సోఫా కదిలింది. దాన్లో నుండి ఒక ఆకారం గాల్లో నడుస్తున్నట్లు అట్లా కదులుతూ... తూలుతూ తలుపులు భళ్ళున తెరుచుకుని మాముందు కుప్ప కూలిపోయింది!

నేను నెత్తిన పిడుగులు పడ్డట్టు నిర్విణ్ణున్నయ్యాను.

అది హమాలీ రంగయ్య 'ఆకారం' - అసలా ఆకారాన్ని ఖచ్చితంగా 'మనిషీ' అని చెప్పడానికేం ఆధారాలు కనిపించడం లేదు. అట్లా అంతగా చిక్కిశల్యమైపోయింది. కండ్లు బారెడు లోతుకు... ఎముకల మీద వేలాడుతున్న చర్మం... తలంతా వెంట్రుకలూడిపోయి పరమ వికృతంగా ఎగశ్వాస పీలుస్తున్నది!

మరైతే హమాలీ రంగన్న ఒకనాడు... మాటలు కాదు - మూటలు బియ్యం మోసీ... మోసీ కండలు తిరిగి ఇనుపముక్కలా... ఛోటా పహిల్వాన్‌లా జబ్బలూ... తొడలూ చరుస్తుండేవాడు - అయ్యో... నాకు పెద్దగా అరవాలనిపించింది. అంటే ఈ ఆర్నెల్ల నుండీ రంగయ్య ఏరకమైన ఆహారం తీసుకోకుండా... పచ్చి మంచి నీళ్ళు కూడా తాగకుండా ఆ మెత్తటి సోఫాలో పడున్నాడు. రంగయ్య అవసరాలన్నీ బయట వుండి విలాస్‌రావే తీరుస్తున్నాడు... తీర్చుకుంటున్నాడు... బాప్‌రే... ఇద్దరివీ... నా ఒళ్ళంతా భగభగ మండింది.

ఇదీ ఒక విజ్ఞానశాస్త్రం. వినూత్న ప్రయోగం! ఫలితం?

" ఒరే విలాస్‌రావ్!" ఒక్క గెంతు గెంతి అడవిపంది లాంటి వాడి మెడ దొరకబుచ్చుకున్నా.

"నీచుడా... దరిద్రుడా... రాస్కెల్! ఇదేం ప్రయోగంరా? ఇవేం ఫలితాలురా? ఇది పచ్చిదోపిడీ... ఇది మానవ కళ్యాణం కోసం కాదురా 'కక్కుర్తి వెధవా...' జనసమూహాన్ని దారుణంగా దోచుకునే హైటెక్ పద్ధతిరా ఇడియట్! ఒక వైపు నిలువుదోపిడీ జరుగుతూనే వుంటే నువ్వేమో టెక్నో ఎక్స్‌ప్లాయిటేషన్ కూడా కానిస్తావా? మొత్తం జనాల సంపదంతా ఒకచోట కుప్పబడడమే కాదురా - నీ బొజ్జ నింపడమే కాదు... వాళ్ళ అనుభూతుల్నీ... ఆశల్నీ... అనురాగాల్నీ... దోచుకుంటున్నావు గదరా రాస్కెల్...?

నా అరుపులతో అంతా గందరగోళంగా మారిపోయింది. విలాస్‌రావ్ కీసరబాసరగా అరుస్తూ పెనుగులాడుతున్నాడు. నా ఒకే ఒక్క బలమైన తన్నుకు ఆ గాజుటేబులూ... గదీ.. లోపల పరికరాలూ భళ్ళున బద్దలై చిందరవందరగా పేలిపోయాయి! ○

## ఓడిపోయే ఊహ!

పువ్వునై పుట్టినా బావుండేది
పూటలో పని ముగిసేది
పరిమళం మది మిగిలేది

*- కన్నా అనంత వేంకటేశన్*